నల్గొండ,
తేదీ .

To,

శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి గారు,
నల్గొండ నియోజకవర్గం శాసనసభ సభ్యులు,
నల్గొండ, తెలంగాణ రాష్ట్రం

From,

నల్గొండ నియోజకవర్గం వడ్డెరలు

గౌరవనీయులైన నల్గొండ నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి గారికి,

విషయం: తెలంగాణ వడ్డెర్ల న్యాయమైన ST డిమాండు పై అధ్యయనం చేసి, అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపి, అక్కడ కూడా బిల్లు పాస్ అయ్యే దిశగా ఒత్తిడి తేవాలని తెలంగాణ శాసన సభ్యులకు విన్నపం

అయ్యా,

వడ్డెర మరియు వివిధ పేర్లతో, భరత ఖండం అంతా విస్తరించియున్న మేము, దేశంలోని కట్టాడాలన్నీ మా రక్తం మరియు చెమటతో నిర్మించిన, అతి పెద్ద సంచార, నిర్మాణ శ్రామిక తెగలము.

బ్రిటిష్ పాలనలో, మమ్ములను, నేర జాతులుగా(క్రిమినల్ ట్రైబ్స్) ముద్రించడం వల్ల, క్రమంగా, సాంఘిక దోపిడీకి గురికాబడ్డాము. ఇలాంటి తెగలకు, స్వతంత్రానంతరం, 1952 లో DNT లుగా పేరు మార్చినప్పటికీ, చెప్పుకోదగ్గ చేయూత లభించక, మేము, అన్ని రంగాల్లో వెనకబడిపోయాము.

1976 SC/ST యాక్టు ద్వారా, చాలా రాష్ట్రాల్లో వడ్డెరలు, SC/ST లుగా గుర్తింపు పొందారు. ఇదే 1976 SC/ST యాక్టు, ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని DNT లను ST లు గా గుర్తించి, మా వడ్డెర్లను మాత్రం విస్మరించడంతో, BC లుగానే మిగిలిపోయాము. 1976 నుండి, మా తెలుగు వడ్డెర్లు, ST కోసం పోరాడుతూనే ఉన్నారు.ఏ కులం లో లేనటువంటి, శారీరక హింస మరియు ప్రాణాపాయ ప్రమాదాలతో కూడిన వృత్తి లో ఉన్న మా వడ్డెరలకు, BC లో అందించే చేయూత చాలక, వృత్తి సంబంధిత సాంఘిక సమస్యల ఊబిలో చిక్కుకు పోతున్నాము. విద్య, ఆర్థిక, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో వెనకబడ్డ మేము, చెప్పుకునే దిక్కులేక పోవడం వల్ల, సంఘంలో దాడులకు కూడా గురి అవుతున్నాము.

సాటి తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో, అన్ని పార్టీలు ST తెలుగు వడ్డెర్ల హక్కుకు మద్దతు పలకడంతో అక్కడ సత్యపాల్ కమిటీ అధ్యయన పర్యటనలు, అసెంబ్లీ తీర్మాణం దాటి త్వరలో పార్లమెంట్ దిశగా ప్రయాణిస్తున్న తీరును, ఈ సందర్భంగా మా గౌరవ శాసనసభ్యునికి గుర్తు చేస్తున్నాము.

మా బ్రతుకులు బాగు పడాలంటే, నిర్దిష్ట వనరులు సమకూర్చి, మెరుగైన విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ తో పాటు, మాకు అట్రాసిటీ చట్ట రక్షణ కూడా ఇవ్వగల మరియు మేము న్యాయంగా ఉండవలసిన ST జాబితాలో మమ్ములను చేర్చే విధంగా, మీరు అసెంబ్లీలో మా ST హక్కుపై మాట్లాడి, అసెంబ్లీ తీర్మాణం చేసి, పార్లమెంటు లో కూడా బిల్లు పెట్టి లో చేర్చే విధంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ధన్యవాదములతో,

ఇట్లు,

నల్గొండ నియోజకవర్గం వడ్డెరలు

Note: నల్గొండ నియోజకవర్గం వడ్డెరల పేరు, ఫోన్ నంబర్ మరియు సంతకాలతో కూడిన పత్రాలను ఈ విజ్ఞప్తికి జత చేస్తున్నాము.